01ATP27F_01ATP27F.qxd 27-10-2025 PM 10:43 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 28 అక్టోబర్ 2025 పేజీలు : 04

- ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వం!!
- స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారం కోసం కదిరిలో పీజీఆర్ఎస్ కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

సమస్యల ఆవశ్యకతను గుర్తించి..!

ఆర్డిఓ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే కందికుంట

కదిరి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

సమస్యల ఆవశ్యకతను గుర్తించి నిర్లక్ష్యం వహించకుండా పిజిఆర్ఎస్ లో అందిన ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కదిరి ఆర్డీఓ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జేసి మోర్య భరద్వాజ్, స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, ఆర్డిఓ వీవిఎస్ శర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా పిజిఆర్ఎస్ కార్యక్రమ నిర్వహణకు ఆర్డీఓ కార్యాలయంలో మండల వారీగా, మున్సిపల్ వార్డుల నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రజల అర్జీల నమోదు శిబిరాలను, అక్కడి ఏర్పాట్లను స్థానిక శాసనసభ్యులు, ఎస్పీ, జేసి, ఆర్డీఓలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

అనంతరం ఆర్డీవో కార్యాలయం ఆవరణలో కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఎస్పి ఎస్.సతీష్ కుమార్, స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, జేసి మోర్య భరద్వాజ్ లు మొక్కలు నాటారు. అనంతరం అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగంగా రెవెన్యూ డిపార్ట్మెంట్ మరియు పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నేడు కదిరిలో జిల్లా స్థాయి పిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువగా అందించాలనే ఉద్దేశంతో.. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నా కూడా మండల, గ్రామస్థాయిలో చిన్న చిన్న అంశాలు ఏవైనా జిల్లా అధికారుల దృష్టికి రానివి.. జిల్లా కేంద్రానికి రాలేని వారి కొరకు మండల స్థాయిలోనే పరిష్కరించడం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. వచ్చిన అర్జీలలో ఎక్కువ శాతం రెవెన్యూ పోలీసు, మున్సిపాలిటీలకు, ఇతర అంశాలకు సంబంధించి ఉంటున్నాయి. స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కారానికి అవకాశం ఉంది. అలాగే అవసరమైతే వారికి సలహాలు, కౌన్సిలింగ్ ఇవ్వడం కూడా జరుగుతుంది. ఈ మేరకు ప్రజలలో సంతృప్తి స్థాయి పెంచడానికి రెవెన్యూ మరియు పోలీసులు శాఖ సంయుక్తంగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్పీ సతీష్ బాబు మాట్లాడుతూ... పోలీసు శాఖకు సంబంధించిన అర్జీలను సత్వరం పరిష్కరించడమే ధ్యేయంగా ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టర్, ఎస్పీ, జేసి, ఆర్డిఓ లు అర్జీలు స్వీకరించి... పరిష్కారం కొరకు వాటిని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్ చేశారు. ప్రజలు సంతృప్తి చెందేలా కాల పరిమితిలోపు నాణ్యతగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు.

దివ్యాంగుల సమస్యలను వింటున్న ఎమ్మెల్యే కందికుంట

కార్యక్రమంలో అందిన కొన్ని విజ్ఞప్తులు :

1.కదిరి మండలం కూటగూళ్లకు చెందిన పి.గంగన్న... కూటగూళ్లలో నిర్మిస్తున్న ఆర్ఓబి బ్రిడ్జికి తన భూమిని తీసుకున్నారని, ఇంకను నష్టపరిహారం మంజూరు కాలేదని... ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే నష్టపరిహారం మంజూరు చేయించవలసినదిగా కలెక్టర్ దరఖాస్తు అందజేశారు.

2.నల్లచెరువు మండలం ఉప్పర్లపల్లికి చెందిన ఎం రాఘవేంద్ర... తన తండ్రికి సంబంధించిన భూమిని ఇతరుల పేరుపై పాస్ బుక్ చేసుకున్నారని, విచారణ చేసి తమ భూమి తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 551 దరఖాస్తులు రాగా వాటిపై తగు చర్య తీసుకుని పరిష్కరించే నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డిఓ వివిఎస్ శర్మ, విద్యుత్ శాఖ ఎస్ ఈ కొమ్ము సంపత్ కుమార్, సర్వ శిక్ష అభియాన్ ఏపీసి దేవరాజ్, డిఆర్డిఏ పీడి నరసయ్య, జిల్లా వైద్యాధికారి ఫైరోజా బేగం, జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, జిల్లా పంచాయతీ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

సౌకర్యాల లేమితో విద్యార్థుల అవస్థలు

- గతంలో నాడు-నేడుకు నోచుకోని ఎంపిపి ఉర్దు పాఠశాల
- ఇప్పటికైనా జిల్లా అధికారులు పాఠశాల అభివృద్ధికి తోడ్పడేరా..?

పాఠశాల చుట్టూ పిచ్చి మొక్కలతో నిండిపోయిన దృశ్యం

శిథిలావస్తలో ఉన్న టాయిలెట్స్

శింగనమల, అక్టోబర్ 27 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రంలోని ఎంపిపి ఉర్దుపాఠశాల సౌకర్యాల లేమితో విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో ఈ పాఠశాల నాడు నేడుకు నోచుకోకపోవడంతో నేడు విద్యార్థులు దుర్గంద పరిస్థితిలో విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి నెలకొందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. మండల కేంద్రంలోని చిన్న కాలువ వీధిలో ఉన్న ఎంపిపి ఉర్దు పాఠశాలలో 28 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా వారికి ఇద్దరు ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారు. ముఖ్యంగా పాఠశాల ఆవరణంలోని సైడు కాలువల నుంచి నీరు పొంగి పొర్లుతూ దుర్గంధాన్ని వెదజల్లుతూ దోమలు, ఈగలతో నిండిపోయి, అపరిశుభ్రంగా తయారైంది. పాఠశాలలోకి అడుగులు పట్టెడానికి స్టెప్స్ కూడా సరిగా లేక పోవడం దౌర్భాగ్యం. కూర్చోవడానికి బెంచులు కూడా లేక నేల మీదే కూర్చుంటున్న విద్యార్థులు, వారికి బోధించే ఉపాధ్యాయులకు సరైన ఫర్నీ చర్ లేక పోవడం విచారకరమైన విషయం. గతంలో నిర్మించిన టాయిలెట్లు వాడుకలో లేక పోవడంతో అవి శిథిలావస్తకు చేరి ప్రమాద కరంగా మారడంతో వాటిని తొలగించాలని విద్యార్థులు చెబుతున్నారు.

బండలపైనే భోజనం చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులు తరచూ జబ్బుల భారిన పడుతున్నారు : విద్యార్థుల తల్లిదండ్రులు

విద్యార్థులు అపరిశుభ్రంగా ఉన్న పాఠశాల పరిసర ప్రాంతాల్లోనే ఉంటూ ఆడుకుంటూ, అక్కడే బోనం చేయడం మూలంగా తరచూ జబ్బుల పాలవుతున్నారు. పాఠశాల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, మాకు అందుబాటులో ఉండే పాఠశాల ఇదొక్కటే కావున మా పిల్లలను ఇక్కడికి పంపాల్సిన పరిస్థితి ఉంది. కావున అధికారులు, నాయకులు ఇప్పటికైనా స్పందించి పాఠశాలను పట్టించుకుని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి మా పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పి, వారిని ఉన్నత శిఖరాలకు ప్రోత్సహించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

పాఠశాల గేటు ముందు పందుల స్వైర విహారం

మా పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేక ఈ ఇబ్బందులు : ప్రధానోపాధ్యాయులు జావిద్

మా పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేకనే పందులు చొరబడుతూ అశుభ్రతను కలగచేస్తున్నాయి. అదే విధంగా మురికి నీరు కాలువలు ఇటుపక్క వచ్చే విధంగా ఏర్పాటు చేయడంతో అవి వచ్చి మరింత అశుభ్రంగా కనిపిస్తోంది. వాటిని ఇతర ప్రాంతాలకుమళ్లిస్తే పాఠశాలకు దుర్గందం వెద జల్లకుండా ఉంటుంది. అదే విధంగా విద్యార్థులకు బెంచీలు లేక కిందనే కూర్చుంటున్నారని తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎంఈఓ నరసింహరాజును వివరణ కోరగా.. గతంలో నాడు-నేడు కింద ఫస్ట్ ఫేస్, సెకండ్ ఫేస్ కింద ప్రతిపాదనలు పంపినప్పటికీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున నాడు-నేడుకు ఎంపిక కాలేదని, నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక మండల వ్యాప్తంగా శింగనమల, గోవిందరాయని పేట, ఏకుల నాగేపల్లితోపాటు మరికొన్ని గ్రామాల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాల అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారని నిధులు మంజూరు అయిన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని వివరించారు.

నిండు కుండలా భైరవానితిప్ప ప్రాజెక్టు

గుమ్మఘట్ట అక్టోబర్ 27 ప్రభాతవార్త

రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గం రైతులకు వరం లాంటిది భైరవానితిప్ప ప్రాజెక్టు కర్ణాటక ప్రాంతంలోని వర్షాలు సమృద్ధిగా కురిస్తే ప్రాజెక్టుకు వరదనీరు బిరబిరా పరుగులెడుతూ వరద నీరు వచ్చి చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు రైతుల్లో కళ్ళల్లో సంతోషం చెప్పలేనిది 12 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు నీటిని అందించేందుకు రెండు టిఎంసిలు గల సామార్థ్యాన్ని బిటిపి ప్రాజెక్టు కలిగి ఉంది ప్రస్తుతం ఎగువ నుంచి వస్తున్న నీరు ప్రాజెక్టు లో 1653.2 అడుగుల నీరు చేరాయి నాలుగు స్పిల్ వే గేట్లు ద్వారా 5,6,7,8 వ గేట్లు ద్వారా ఒక్క అడుగు మేర 3504 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు 3500 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు లోకి చేరుతున్నాయి అయితే భైరవానితిప్ప ప్రాజెక్టు కు సందర్శికులు ఎక్కువ వస్తున్నందున పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని ఉన్నటువంటి గ్రామాలకు వెళ్ళాల్సిన వాహనాల రాకపోకలను ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు భైరవానితిప్ప ప్రాజెక్టు లోకి చేరుతున్న నీరు వేగంగా చేరుకోవడం తో వేదావతి హగరి పరివాహక ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామాలలో ప్రమాదపు హెచ్చరికలు జారీ చేసారు ఆయా గ్రామాలలో నది ఒడ్డున చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు

ఆ విద్యార్థులు పాఠశాలల్లో ఉన్నట్లా?...లేనట్లా?

- గత వారం రోజులుగా 23 శాతం మంది విద్యార్థులు గైరహాజరు
- పలు పాఠశాలల్లో విద్యార్థులు రాకపోయినప్పటికీ అటెండెన్స్ వేస్తున్నట్లు ఆరోపణలు
- తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేయడమే కారణం ?

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

ఒక విద్యార్థి మూడు రోజులు వరుసుగా పాఠశాలకు రాకపోతే హెచ్ఎం తో పాటు సంబంధిత టీచర్ ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి ఆరా తీయాలి. అలా నెల రోజులు పాటు రాకపోతే అటెండెన్స్ తో పాటు యుడైస్ లో పేరు తొలగించాలని నిబంధన ఉంది. కానీ గత వారం రోజులుగా 23 మంది విద్యార్థులు పాఠశాలలకు రావడం లేదు. దీనిని బట్టి చూస్తే ఆ విద్యార్థులు పాఠశాలల్లో ఉన్నట్లా? .లేనట్లా? అన్నది అర్థం కావడం లేదు. సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేస్తున్నారని ఆరోపణలు వినపడుతున్నాయి. 2025 26 విద్యా సంవత్సరంలో అనంతపురం జిల్లాలో 1846 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు 2,09,253 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రతిరోజు ఉదయం 10:30 గంటల లోపు లీప్ యాప్ లో ఆయా తరగతి టీచర్ అటెండెన్స్ వెయ్యాలి. ఈ పాఠశాలలను పర్యవేక్షణ చేయడానికి జిల్లా స్థాయిలో జిల్లా విద్యాశాఖ అధికారి, డివిజన్ స్థాయిలో ఉప విద్యాశాఖ అధికారులు, మండల స్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు 1,2 , పాఠశాల స్థాయిలో హెచ్ఎం లు ఉన్నారు. అయితే ఒక విద్యార్థి వరుసుగా మూడు రోజులపాటు పాఠశాలకు రాకపోతే సంబంధిత పాఠశాల హెచ్ఎం పాటు తరగతి టీచర్ విద్యార్థి ఇంటికి వెళ్లాలి. లేదా ఫోన్ ద్వారా ఎందుకు పాఠశాలకు రావడం లేదో అని తల్లిదండ్రులతో ఆరా తీయాలి. అందుకు గల కారణాలు కూడా రాతపూర్వకంగా రాయించుకోవాలి. వరుసుగా నెల రోజులు పాటు విద్యార్థులు పాఠశాలకు రాకపోతే అటెండెన్స్ తో పాటు యు డైస్ లో కూడా పేరు తొలగించాలని ప్రభుత్వ నిబంధన ఉంది. అయితే పలు పాఠశాలల్లో నెలలు తరబడి విద్యార్థులు రాకపోయినప్పటికీ... వారి పేర్లు తొలిగిస్తే వచ్చే సమస్యలను ఎదుర్కోలేక, రాకపోయినప్పటికీ అప్పుడప్పుడు వస్తున్నట్లు అటెండెన్స్ వేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అందులో భాగంగా తాజాగా బ్రహ్మసముద్రం మండలం గొంచిరెడ్డిపల్లి యూపీ స్కూల్ లో పలువురు విద్యార్థుల పేర్లు అటెండెన్స్ లో ఉన్నాయి. కానీ గత నాలుగు నెలలుగా పాఠశాలకు రాకపోయినప్పటికీ వారి పేర్లు తొలగించకుండా అలాగే ఉంచడం జరిగింది. ఆ విద్యార్థులకు హెచ్ఎం తన ఇంట్లో చదువుతున్న చెబుతున్న ఘటనలో ఆయన ఆదివారం సస్పెన్షన్ అయ్యారు. ఆ మండల విద్యాశాఖ అధికారులు పలుమార్లు ఆ పాఠశాలను తనిఖీ చేశారు. కానీ అటెండెన్స్ పరిశీలించి అందులో పేర్లు ఉన్న విద్యార్థులు పాఠశాలలకు సక్రమంగా వస్తున్నారా లేదా అని ఆరా తీయకుండా నిర్లక్ష్యం చేయడం జరిగింది. దీంతో ఆ మండల విద్యాశాఖ అధికారులపై కూడా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోబోతున్నారు. అయితే జిల్లాలో గత వారం రోజుల అటెండెన్స్ లో వంద శాతం లో 23 శాతం మంది విద్యార్థులు పాఠశాలలకు రావడం లేదంటే అందులో ఉన్న విద్యార్థులు నిజంగా వస్తున్నారా? లేదా? అని పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారులది. అలాంటి బాధ్యతగల అధికారులలో కొందరు అధికారులు పాఠశాలలను తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేస్తున్నారని ఆరోపణలు వినపడుతున్నాయి. అందుకు గొంచిరెడ్డిపల్లి యూపీ స్కూల్ లో తాజాగా జరిగిన ఘటనే ఉదాహరణ. అయితే కనీసం ఇప్పటికైనా పాఠశాలలను తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేస్తున్న ఆ కొందరు అధికారులు నిర్లక్ష్యం వీడి తమ పరిధిలోని పాఠశాలల అటెండెన్స్ లో పేర్లు ఉన్న విద్యార్థులు ఎన్ని రోజులుగా పాఠశాలలకు రావడం లేదు, ఎందుకు రావడం లేదు అని స్పష్టంగా ఆరా తీసి నెలలు తరబడి పాఠశాలలకు రాని విద్యార్థుల పేర్లను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అయితే ఆ విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

ఎంఈఓలకు ఆదేశాలు ఇస్తాం : డీఈఓ ఎం.ప్రసాద్ బాబు

ప్రస్తుత విద్యా సంవత్సరంలో జిల్లాలోని 1846 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు 2,09,253 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో గత వారం రోజులుగా 23 శాతం మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయినట్లు తెలిసింది. దీనిపైన ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని ఎంఈఓలకు ఆదేశాలు ఇస్తున్నాము. ఆ 23 శాతం మంది విద్యార్థులు ఎన్ని రోజులుగా రావడం లేదు, ఎందుకు రావడం లేదు అన్నవి పరిశీలన చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని ఎంఈఓ లకు ఆదేశాలు ఇస్తాము.

పరిస్థితి మారేనా..ప్రజాదరణ పెరిగేనా..!

- ప్రజలకు పోలీసులకు పెరుగుతున్న దూరం - ఎస్పీ సందర్శనతో పరిస్థితి చక్కబడేనా..?

యాడికి(తాడిపత్రి), అక్టోబరు27, ప్రభాతవార్త

నీతికి నిజాయితీకి మారు పేరు పోలీసులు. ఇది ఒకప్పటి మాట అంటూ స్థానికులు యాడికి పోలీసులను ఉదహరిస్తున్నారు. పోలీసులంటే భరోసా ఇచ్చే రోజులు పోయి భయపడే రోజులు వచ్చాయని ఇక్కడి జనం బేంబేలెత్తిపోతున్నారు. ఇక్కడి పోలీసుల చర్యలతో వ్యవస్థకే మకిలి అంటుకుంటోందని, ఒకప్పుడు పోలీసులంటే ఎంతో గౌరవం ఉండేదని, ప్రస్తుతం పోలీసులంటే ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోందనే వాదనలు ఇక్కడ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇక్కడి కొందరు అధికారులు, సిబ్బంది కాసులకు కక్కుర్తిపడి అధర్మాన్ని పీఠమెక్కిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీరి అక్రమాలను ప్రశ్నించే ధైర్యం చేయలేని జనం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొనిపోతున్నా ప్రయోజనం లేదు. ఫిర్యాదు చేయడానికి వచ్చే వారిని కౌంటర్ కేసులతో భయపెట్టి రాజీలు చేసి జేబులు నింపుకుంటున్నారనే అపవాదును ఇక్కడి పోలీసులు మూట గట్టుకుంటున్నారు. ప్రజలకు, పోలీసులకు మధ్య పెరుగుతున్న ఈ దూరం త్వరలో జరగనున్న ఎస్పీ సందర్శనతోనైనా మారేనా అని జనం ఆశగా ఎదురు చూస్తున్నారు.

న్యాయం వధ..ధర్మం చెర..!

బాధితులకు అండగా నిలబడి న్యాయాన్ని, ధర్మాన్ని కాపాడాల్సిన పోలీసులే వాటిని విస్మరిస్తుంటే ఇక సామాన్యులకు దిక్కెవరని

ఇక్కడి జనం గగ్గోలు పెడుతున్నారు. ఈ పోలీసు స్టేషన్‌లో న్యాయం దక్కక ఉన్నతాధికారుల వద్దకు బాధితులు వరుస కడుతుంటే

పోలీసు స్టేషన్ యాడికిలో ఉందా..మా వద్ద ఉందా అంటూ వారే ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారంటే ఇక్కడి పోలీసుల తీరును ఇట్టే అర్థం చేసుకోవచ్చు. పలుకుబడి గల వ్యక్తులకు అనుకూలంగా తాము చెప్పినట్లు బాధితులు వినకపోతే కౌంటర్ కేసులు కట్టడం ఇక్కడ రివాజుగా మారింది. అలాంటి బాధితుల్లో పెండేకల్లుకు చెందిన నారాయణస్వామి, పెద్దవుల్లయ్య, పి.వెంగన్నపల్లికి చెందిన పంపిరెడ్డి, లక్ష్మీనాథరెడ్డి, రామేశ్వరరెడ్డి వంటి వారు పదుల సంఖ్యలో ఉన్నారు. ఇటీవల పాత పోలీసు స్టేషన్ వద్దనున్న ఓ ఇంజినీరింగ్ దుకాణంలో ఓ యువకుడు చోరీకి పాల్పడితే ఆ యువకుడి తండ్రే మందలించడంలో భాగంగా చేయిచేసుకున్నాడు. ఆ తర్వాత ఆ దుకాణం యజమాని ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌కు వెళితే పంచాయతీ చేసుకోమని ఓ గ్రామపెద్ద వద్దకు పంపడం,అది నచ్చక తిరిగి పోలీసు స్టేషన్‌కు వెళితే నీవే ఆ యువకున్ని కొట్టావంట నీ మీదే కౌంటర్ కేసు పెట్టాల్సి వస్తుందని భయపెట్టి ఫిర్యాదు తీసుకోకుండా వెనక్కు పంపారు. ఓ ప్రభుత్వ స్థలం కబ్జా విషయంలో తమను బెదిరించడానికి కర్రలు, రాడ్లు పట్టుకొని తన అనుచరులతో గ్రామంలో తిరిగిన వ్యక్తిపై ఈ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే తమపైనే కౌంటర్ కేసు నమోదు చేశారని, కౌంటర్ కేసులో నమోదు చేసిన సమయంలో వాస్తవంగా తాము ఓ సీఐ సమక్షంలో ఉన్నా కూడా కౌంటర్ కేసు నమోదు చేశారని ఇక్కడి పోలీసులపై ఉన్నతాధికారులకు, కోర్టుకు విన్నవించినా న్యాయం జరగడం లేదని పెద్దవుల్లయ్య అనే బాధితుడు వాపోతున్నాడు. విలేకరి ఇంటిపై సీసాలతో దాడిచేసి భయాందోళనకు గురిచేసిన సంఘటనపై కేసు నమోదు చేసిన ఇక్కడి పోలీసులు ఈ కేసు దర్యాప్తును అటకెక్కించడమే గాక అతనిపైనే బనాయించిన అక్రమ కేసును పరిశీలించి ప్రమేయం లేకుంటే అతని పేరును తొలగించమని ఉన్నతాధికారులు చెప్పి 10 నెలలు దాటినా ఉలుకు పలుకు లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత ఉదంతాలు ఇక్కడ చోటు చేసుకుంటున్నాయి. పోలీసులే ఇలా చేస్తుంటే సామాన్యులకు దిక్కేదని, చేను మేస్తున్న ఈ కంచెలపై చర్యలు ఉండవా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. త్వరలో ఈ స్టేషన్‌ను సందర్శించనున్న ఎస్పీని ఈ బాధితులందరూ కలసి తమ వేదనను వినిపించనున్నట్లు సమాచారం.

చేను మేస్తున్న కంచెకు చెక్ పడేనా..?

– హైదరాబాద్‌కు వెళ్లి వస్తున్న యాడికికి చెందిన పట్టుచీరల వ్యాపారిని బెదిరించి రూ. 30 వేలు వసూలు చేయడంపై అప్పట్లో దుమారం రేగింది.

– ఈ స్టేషన్ పరిధిలోని సిమెంట్ కర్మాగారంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి భార్య ఆత్మహత్యకు పాల్పడితే అతన్ని వేదించకుండా ఉండటానికి రూ. 50 వేలు వసూలు చేసుకున్నట్లు కర్మాగారం ఆవరణలో ఆరోపణలు వెల్లువెత్తాయి.

– కర్ణాటక నుంచి జీరో పద్ధతిలో కొనుగోలు చేసిన ముగ్గురు ట్రాక్టరు యజమానులను స్టేషన్‌కు పిలిపించి కేసుల పేరుతో భయపెట్టి వారి నుంచి రూ. 1 లక్ష వరకు వసూళ్లకు పాల్పడినట్లు ఉన్నతాధికారుల దృష్టికి కూడా వెళ్లడం విశేషం.

– గతేడాది సెప్టెంబరులో రాయలచెరువు స్టేషన్ సమీపంలోని ఓ పాత ఫ్యాక్టరీలో పేకాట ఆడుతున్నట్లు పోలీసు విభాగం నుంచే సమాచారం వచ్చినప్పటికీ, పేకాటరాయుళ్లు దొరికినప్పటికీ దాదాపు రూ. 1.60 లక్షలు జేబు నింపుకొని మాఫీచేసిన ఉదంతం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

– అదే నెలలో కర్ణాటక మద్యాన్ని యాడికిలోకి తరలిస్తున్న సందర్భంలో పట్టుపడిన ఇద్దరు వ్యక్తుల్లో ఒకరిని తప్పించడానికి, మరొకరిని విలేకరుల ఎదుట బహిర్గత పరచకుండా ఉండటానికి రూ.30 వేలు వరకు చేతులు మారినట్లు సిబ్బందే బహిరంగంగా చర్చించుకోవడం అప్పట్లో వినిపించింది.

– ఇక్కడి అధికారి పీడీఎస్ బియ్యం వ్యాపారానికి సహకరిస్తూ రూ. కోట్లు కొల్లగొట్టాడని, ఈ స్టేషన్ పరిధిలోని సబ్ డివిజన్‌కు ప్రత్యేక అధికారి వచ్చిన తర్వాతనే మూడు సార్లు పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం పట్టుడటం ఈ అధికారి అక్రమాలకు నిదర్శనమని

చర్చ నడుస్తోంది.

– ఈ అధికారిని అడ్డం పెట్టుకొని ఇద్దరు సిబ్బంది స్టేషన్‌కు వచ్చే బాధితుల వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నారని, గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితిని పోలీసు స్టేషన్‌లో చూడలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్టేషన్ స్థితిగతులపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి స్థానికంగా మసకబారిన పోలీసు ప్రతిష్టను ఇనుమడింప చేస్తారనే ఆశాభావాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు

రైతుల సమస్యలపై పోరాడుదాం

- జిల్లా సహాయ కార్యదర్శి రైతు సంఘం బిహెచ్ రాయుడు

బెలుగుప్ప, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్‌రాయుడు

జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పోరాడుదామని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.హెచ్.రాయుడు పిలుపునిచ్చారు. సోమవారం బెళుగుప్ప మండల కేంద్రంలో మండల రైతు సంఘం మహాసభ నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా మండలంలో యర్రగుడి, తగుపర్తి, ఆకంపల్లి, గంగవరం, కొనంపల్లి, ఆవులేన్న గ్రామాలలో రైతుల భూములను సోలార్ పేరుతో కార్పొరేట్లకు కట్టబెట్టడానికి ప్రభుత్వాలు ఆదేశాలు ఇవ్వడం రైతులకు తీవ్ర అన్యాయం చేయడమే అన్నారు. పంటలకు గిట్టుబాటు ధరకల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షులుగా బాబు ప్రధానకార్యదర్శిగా శ్రీనివాసులురెడ్డి, కమిటీ సభ్యులుగా మరెన్న వన్నూరుస్వామి గణేష్ క్రిష్టప్ప ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బికె.బీమన్న రైతులు పాల్గొన్నారు.

సివిల్ రైట్స్ డే, సిటిజెన్ రెస్పాన్సిబిలిటీస్ అనే అంశాలపై వ్యాసరచనపోటీలు

బెలుగుప్ప, అక్టోబర్ 27 ప్రభాతవార్త

వ్యాసరచనపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న దృశ్యం

బెలుగుప్ప ఉన్నత పాఠశాలలో సివిల్ రైట్స్, సిటిజెన్ రెస్పాన్సిబిలిటీస్ అనే అంశంపై మండల స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు కాలువపల్లి, నరసాపురం, బెలుగుప్ప ఉన్నత పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో కాల్వపల్లి పాఠశాలలకు చెందిన కాలువపల్లి లహరి ప్రథమ స్థానం, నరసాపురం పాఠశాలకు చెందిన స్వాతి ద్వితీయ స్థానం, బెలుగుప్ప పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని వెన్నపూసల ఉషశ్రీ తృతీయ స్థానం సాధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పాటిల్ మల్లారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి హరికృష్ణ, బెలుగుప్ప ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకట ప్రసాద్, విద్యార్థులను అభినందించారు.

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

బ్రహ్మసముద్రం అక్టోబర్ 27 ప్రభాతవార్త

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు దృశ్యం

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల స్థాయి లో ఎం ఆర్ సి నందు పిల్లలకు ఈజీ రైటింగ్, ఎలక్షన్ , క్విజ్ పోటీలు మండల విద్యాశాఖ అధికారులు ఓబుళపతి, కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఇందులో సెలెక్ట్ అయిన విద్యార్థులను నియోజకవర్గస్థాయి కి పంపడం జరుగుతుంది ఒకటవ బహుమతి ఎన్ చందన కేజీబీవీ రెండవ బహుమతి ఎం గగన అంబేద్కర్ గురుకుల పాఠశా లమూడవ బహుమతి ఎ జీక్షిత జడ్పీహెచ్ఎస్ పాల వెంకటాపురం విద్యార్థులకు బహుమతులు అందించినట్లు ఎంఈఓ ఓబుళపతి తెలిపారు

ఆధార్ క్యాంపులు నిర్వహించండి

బ్రహ్మసముద్రం అక్టోబర్ 27 ప్రభాతవార్త

వినతి పత్రం అందిస్తున్న మల్లికార్జున

మండల వ్యాప్తంగా విద్యార్థులకు ఆధర్ క్యాంపులు నిర్వహించాలని సోమవారం ఎస్ కొండాపురం సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున తాసిల్దార్ సుమతికి వినతి పత్రం అందించారు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు చదువుతున్న పాఠశాలల్లోనే ఆధార్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయిస్తే అధికారులు పట్టించుకోవడంలేదని పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఆధార్ మార్పుల కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాసిల్దార్ కు పీజిఆర్ఎస్లో వినతిపత్రం అందించారు.

హగరి సరిహద్దులలో ప్రమాదం పొంచి ఉంది జాగ్రత్త పడండి

హగిరిలో నీటిప్రవాహంని పరిశీలించిన తెదేపా నాయకులు

హగరి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న తెదేప నాయకులు

కనేకల్లు అక్టోబర్ 27 ప్రభాతవార్త

భైరవణ తిప్ప ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయడంతో సోమవారం కనేకల్ హగిరికి నీటి ప్రవాహం ముంచుకొచ్చింది హగిరి సరిహద్దుల్లో ఉన్న ప్రజలు రైతులు జాగ్రత్త వహించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు సూచించారు. కణేకల్ మండల లోని వేదవతి హగిరిలో నీటి ప్రవాహాన్ని టీడీపీ నాయకులు సోమవారం పరిశలించారు.. బీటీపీ ప్రాజెక్ట్ నుండి వేదవతి హగిరికి నీరు విడుదల చేసిన నేపథ్యంలో అక్కడి పరిస్థితిని వారు పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు..అలాగే వేదవతి హగిరిలోని ఉరవకొండకు వెళ్ళు రహదారిని కూడా పరిశీలించి త్వరలోనే 6 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం నూతన రహదారి కూడా నిర్మించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు సహకారంతో ఇక్కడ నిర్మించే రహదారికి నిధులు మంజూరు అయినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ కన్వినర్ లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జి ఆనంద్, చెరువు సంఘము అధ్యక్షులు బిటి రమేష్, హాస్పిటల్ కమిటీ మెంబర్ కురుబ నాగరాజు పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోధుడు వి.ఎన్.రెడ్డి మృతి

హిందూపురం టౌన్ అక్టోబర్ 27 ప్రభాతవార్త



వి.ఏన్ రెడ్డి ఫైల్ ఫోటో

స్వాతంత్ర సమరయోధుడు వెంకటాపురం నరసింహారెడ్డి 103 సోమవారం ఉదయం కర్ణాటక రాష్ట్రం పావుగడ తాలూకా వెంకటాపురంలో మృతి చెందాడు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కల్లూరు సుబ్బారావు, తరిమెల నాగిరెడ్డి, ఏ.ఎమ్ లింగన్న తదితరులతో కలిసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో అనేకసార్లు వి.ఏన్ రెడ్డి జైలు జీవితం కూడా గడిపారు. కర్ణాటక రాష్ట్రం విదురసత్రంలో జరిగిన దక్షిణ భారత జలియన్వాలాబాగ్ ఉద్యమంలో కూడా సమరయోధులతో కలిసి పాల్గొన్నారు. వి.ఎన్. రెడ్డి ఎంతో సామాజిక స్పృహతో గత దశాబ్దపు జీవన విధానాన్ని ఇప్పటి తరానికి వారధిగా అందించారని మంచి మానవతావాదిగా గుర్తింపు పొందాలని వక్తలు తెలిపారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ తీసుకుంటున్న చివరి వ్యక్తిగా వి,ఎన్ రెడ్డి నిలిచారు వి,ఎన్ రెడ్డి మృతికి లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు ఉదయ్ కుమార్, రైతు సంఘం నాయకుడు వెంకటరామిరెడ్డి, చిదంబర రెడ్డి తదితరులు నివాళులర్పించారు. మృతునికి 5 మంది కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతుల వెల్లువ

పరిగి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):

వినతులు పరిశీలిస్తున్న తహసీల్దారు

మండల కేంద్రమైన తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం స్థానిక మండల ప్రజలు, పలు సమస్యలపై అధికారులు దృష్టికి తీసుకువచ్చి వినతలను ఇవ్వడం జరిగింది అధికారులు వాటిని పరిశీలించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియపరిచారు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారుగా 11 వినతులు వచ్చినట్లు మండల తాసిల్దార్ హసీనా సుల్తానా తెలియజేశారు.

అంధుల పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం

పరిగి, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):

మొక్కలు నాటుతున్న దృశ్యం

కార్తీకమాస దినోత్సవం సందర్భంగా సోమవారం అందుల పాఠశాలలో చెట్లు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపల్ రాజేశ్వరి ఆధ్వర్యంలో చెట్లు నాటారు పాఠశాల ఆవరణంలో సుమారు 50 మొక్కలు దాకా నాటి నీరు పోశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అధికారులుగా కుల్లాయప్ప,రాహుల్, హాజరై చెట్లు నాటే కార్యక్రమాన్ని అభినందించారు అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతులు లేకుండా చెట్లు తొలగించడం చట్టరీత్యా నేరం అలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా కేసు నమోదు చేస్తామని తెలియజేశారు

పంచాయితీల్లో సొంత ఆదాయ పనురులపై శిక్షణ.. ఎంపీడీవో

డి.హిరెహాళ్ అక్టోబరు 27 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల్లో స్వంత ఆదాయ వనరులను పెంపొందించుకునే విధానంపై 20252026 సంవత్సరంకు ఆర్ టి ఎస్ ఏ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడంపై శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దాస్ నాయక్ సోమవారం తెలిపారు. ఈ శిక్షణ తరగతులు ఓఎస్ఆర్ అంశంపై మండల పరిధిలోని సర్పంచులకు, పంచాయతీరాజ్ సిబ్బందికి ఈనెల 28 మంగళవారం, 29 బుధవారం రెండు రోజులు శిక్షణా తరగతులు డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో చెప్పారు. ఈ శిక్షణా తరగతులకు డి.హిరేహాళ్ మండలంకు సంబందించిన గ్రామ పంచాయితీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు హాజరు కావాల్సి ఉంటుందని ఆయా పంచాయతీల కార్యదర్శిలు ప్రత్యేక చొరవ తీసుకొని సర్పంచులు, సిబ్బంది హాజరయ్యేలా బాధ్యత వహించాలని ఎంపీడీవో సూచించారు. శిక్షణలో పాల్గొనే సిబ్బంది అందరూ తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తో పాటు హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

జాతీయ సేవా ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవం

గుమ్మఘట్ట అక్టోబర్ 27 ప్రభాత వార్త

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం విభాగం 3 75వీరాపురం గ్రామం నందు

ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు బృందం

ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. సోమవారం ఉన్నతపాఠశాల 75వీరాపురం గ్రామంనందు ఏర్పాటు చేయబడిన ప్రారంభోత్సవ సభలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్యామ్ సన్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ఆనేది విద్యార్థుల్లోసామాజిక సేవాభావాన్ని,సామాజిక స్పృహను, నాయకత్వ లక్షణాలను కలిగించడం మరియు సామాజిక సమస్యల పట్ల అవగాహననుపెంచి గ్రామీణప్రజలను ఆహార,ఆరోగ్య, పరిసరాల పరిశుభ్రత, మూఢనమ్మకాల పట్ల చైతన్యవంతుల్ని చేయడం ప్రధానమన్నారు. గ్రామ సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి నారాయణ మాగ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పగానే సంతోషంతో అంగీకరించి మీకు అన్ని విధాల సహకరిస్తామని చెప్పడం జరిగిందని దానికి అనుగుణంగానే ఈరోజు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని వారికి మా గ్రామం తరపున ధన్యవాదాలు అన్నారు. గ్రామంలో చాలా విషయాల పట్ల ప్రజలని చైతన్యవంతం చేయాలని, అలాగే కొన్ని అపరిశుభ్ర ప్రదేశాల్లో పరిశుభ్రం గావించి వాలంటీర్లు సేవ చేయాలని కోరారు. ప్రోగ్రాం ఆఫీసర్ డి నారాయణ మాట్లాడుతూ గ్రామంలో చేయవలసిన సేవా కార్యక్రమాలన్నీ పరిశీలించామని 7 రోజుల ప్రణాళికలో పేర్కొన్న విధంగానే అన్నింటిని పక్కగా వాలంటీర్లు సేవాభావంతో తప్పకుండా చేసి మంచి పేరు తెచ్చుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి నారాయణతో పాటు అధ్యాపకులు బాల నరసింహులు, బాబు లక్ష్మీనారాయణ, నాగరాజు రెడ్డి, వినోద్ కుమార్ ఉపాధ్యాయులు విశ్వనాథ్, మోహన్ బాబు, చింతయ్య, ప్రసాద్,ప్రశాంత్,భక్తవత్సలం సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్ట రీత్య నేరం

లింగ నిర్ధారణ కమిటీతో ఆర్డీవో వసంత బాబు సమీక్ష సమావేశం

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో వసంత బాబు

లింగ నిర్ధారణ చట్టరీత్య నేరమని కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు అన్నారు. కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆయన వైద్య ఆరోగ్యశాఖ లింగ నిర్ధారణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లు, మెడికల్ షాపుల నిర్వహకులకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అబార్షన్ కోసం విచ్చలవిడిగా మందులు అమ్ముతున్న షాపులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. లింగ నిర్ధారణకుపాల్పడితే జైలుశిక్ష తప్పదన్నారు. ఆడపిల్లలపై వివక్షతను తొలగించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రాజేష్ కుమార్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, గైనకాలజిస్ట్ వైద్యాధికారి ప్రసన్న భారతి, ఆర్డిటి గైనకాలజిస్ట్, డాక్టర్ శ్వేత, సిడిపివోలు ప్రసన్న లక్ష్మీ, పద్మావతి, నాగమణి ,పద్మ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్, లైన్స్ క్లబ్ సభ్యులు కంబాల తిమ్మారెడ్డి ,ఆరోగ్య సహాయకుడు జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

30 తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం

కళ్యాణదుర్గం రూరల్ అక్టోబర్ 27 ప్రభాతవార్త

మానవ హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్

అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం భారతదేశ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన నియోజకవర్గం పరిధిలోని సెట్టూరు మండలం చింతర్లపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం మరియు బెంగళూరు వైదేహి ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరం ప్రతి ఒక్కరూ సద్వినిచేసుకొని వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈ శిబిరం నందు క్యాన్సర్ గుండె షుగర్ బీపీ కీళ్లు ఎముకలు కిడ్నీ తదితర సంబంధిత వ్యాధుల కు సంబంధించి అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వ్యాధులకు శస్త్ర చికిత్సలను కూడా ఎన్టీఆర్ వైద్య సేవ ఆయుష్మాన్ భారత్ పిఎంజేవై స్కీముల ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ వైద్య శిబిరంలో ప్రఖ్యాత వైద్యులు లోకేష్ భరణి తో పాటు వైద్య బృందం హాజరవుతున్నట్లు తెలిపారు.గ్రామ నాయకులు, చాపిరి చెన్నకేశవులు మూర్తి సహకారంతో గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు పేదలు ఖరీదైన వైద్యం చేయించుకోవడానికి ఇదొక చక్కటి అవకాశం అని ప్రతిఒక్కరుహాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్రామ సమస్యల పరిష్కారానికే పల్లె బాట కార్యక్రమం

లేపాక్షి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పిఎ సురేంద్ర

గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పల్లె పాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏ సురేంద్ర తెలిపారు. సోమవారం మండలం లోని బిసలమానే పల్లి పంచాయతీ గ్రామాల్లో ఆయన పర్యటించారు. పలు విషయాలపై ప్రజలు నాయకులతో సంభాషించారు. ప్రధానంగా సిసి రోడ్లు, డ్రైనేజీల సమస్య ఉందని ప్రజలు ఎమ్మెల్యే పిఏ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పిఏ మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ నేతృత్వంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకే గ్రామాల్లో పర్యటించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో సమస్యలను ప్రస్తుతం గుర్తించడం జరుగుతుందన్నారు. ఆ సమస్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఎమ్మెల్యే బాలకృష్ణ ద్వారా ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరుగుతుందన్నారు. త్వరలోనే గ్రామ సమస్యలు పరిష్కారం జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, మండల కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలక్క, నాయకులు అశ్వర్థప్ప, సంజీవ, ఆదినారాయణ, ఆదిమూర్తి, నరసన్న, రామచంద్రప్ప, చంద్ర, నందిష్, నాగార్జున, నరేష్, రాము, కుమార్, రవి, గంగాధర్, బాబు, అనిగరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కుర్లపల్లిలో నేలకొరిగిన మరో చింత చెట్టు

-తెలిసినా తెలియనట్టు నటిస్తున్న అటవీశాఖ అధికారులు

లేపాక్షి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

నేలకొరిగిన చింతచెట్టు

ఇటీవల కాలంలో మండలంలో పదుల సంఖ్యలో పచ్చని చింతచెట్లు నేల కొరుగుతున్నాయి. ఈ విషయాలు అటవీశాఖ అధికారులకు తెలిసినా తెలియనట్టు నటిస్తున్నారన్న పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం కుర్లపల్లి రహదారి పక్కనే ఉన్న ఓ చింతచెట్టును వేర్లతో పాటు పెకలించి వేశారు. కొమ్మలు మాత్రం రంపంతో కత్తిరించారు. ఈ విషయాన్ని గ్రామస్తులతో విచారించగా విద్యుత్ శాఖ అధికారులు వైర్లకు అడ్డంగా వస్తున్నాయని చింతచెటకలను పెకలించినట్లు పేర్కొన్నారు. అయితే విద్యుత్ శాఖ ఏఈని ఈ విషయంపై ప్రశ్నించగా వైర్లకు అడ్డం వస్తే కొమ్మలను మాత్రమే తీసివేస్తామని చెట్లను పెకలించమని ఏఈ తెలిపారు. అయితే ఈ చింతచెట్టును ఎవరు కొట్టారన్న విషయంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. చింతచెట్టును జెసిబితో తొలగించినట్టు తెలుస్తోంది. అటవీశాఖ అధికారులకు ఈ విషయం తెలిసినా తెలియనట్లుగా నటిస్తున్నారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. వెంటనే సంబంధిత అటవీశాఖ అధికారులు చింతచెట్టును పెకలించి వేసిన వారు ఎవరన్న విషయాన్ని విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని పలువురు కోరుతున్నారు. అటవీశాఖ అధికారులు చెట్లను కొట్టినప్పుడు కఠినంగా శిక్షలు విధిస్తే మరొకరు పచ్చని చెట్లను కొట్టేందుకు వెనకాడే అవకాశం ఉందన్నారు.

విద్యార్థులకు ఓపెన్ హౌస్‌పై అవగాహన

బెలుగుప్ప, అక్టోబర్ 27 ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా సోమవారం జడ్పిహెచ్ఎస్ స్కూల్ బెలుగుప్ప విద్యార్థులను బెలుగుప్ప ఎస్ఐ స్టేషన్ వద్దకు తీసుకెళ్లి (ఓపెన్ హౌస్) పోలీసుస్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డ్స్, సిసి కెమెరాలు, సెట్, డైల్ 100 ట్యాబ్స్‌ల గురించి, స్టేషన్‌లో ఉన్న లాక్‌అప్‌ల గురించి విద్యార్థులకు చూపిస్తూ వాటి పని తీరు గురించి వికరించడమైనది.

స్టేషన్ విషయాలను వివరిస్తున్న ఎస్ఐ

మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగానే ఆక్రమణల తొలగింపు

నిబంధనల మేరకు నోటీసులు ఇచ్చి ఆక్రమణల తొలగింపు

ఎవరి పట్ల కక్ష సాధింపు లేదు మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్

కళ్యాణదుర్గం అక్టోబర్ 27 ప్రభాతవార్త



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను చేయాలనే ఉద్దేశంతోనే ఆక్రమణలను తొలగించే కార్యక్రమం జరుగుతోందని, నిబంధనల మేరకు నోటీసులు ఇచ్చి వారి నుండి సంజాయిషీ సమాధానాలు తీసుకున్నాక, చట్ట పరిధిలోని ఆక్రమణలను తొలగిస్తున్నామని, ఎవరిపైన ప్రత్యేకంగా కక్ష సాధింపు చర్యలు లేవని మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణభార్గవ్ స్పష్టంచేశారు. సోమవారం కమిషనర్ తన చాంబర్లో మీడియాతో మాట్లాడుతూ ఆర్డిటి ఆసుపత్రి ఎదురుగా ఫేక్‌పట్టా ద్వారా నిర్మించుకున్న హోటల్ దుకాణాన్ని పలుమార్లు నోటీసులు జారీ చేసినా స్పందించకపోవడంతోనే తొలగించాల్సి వచ్చిందనిఅన్నారు. అంతేకాకుండా ఆర్డిటి సంస్థ తోపాటు ఆర్‌అండ్‌బి అధికారులు, ప్రజల తరఫున ఎంఆర్పిఎస్ నాయకులు రూరల్ పోలీస్ స్టేషన్ పోవడానికి ఇబ్బంది కలిగించేలా రహదారి నిండా ద్విచక్ర వాహనాలు ఉంచడంవల్ల ట్రాఫిక్కు తీవ్రఅంతరాయం కలుగుతుందన్న ఫిర్యాదుల మేరకు తొలగించినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు కూడా ఫేక్ పట్టాగా ధ్రువీకరించారన్నారు ఇదిలా ఉండగా కంబదూరు రోడ్డులో మారుతి చౌదరికి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ భవనాలు ఆర్ అండ్ బి భవనాల శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు రోడ్డు విస్తరణలో భాగంగా ఆక్రమణలో ఉన్న భవనాలను సర్వే చేసి నిర్ధారించుకున్నాకే నోటీసులు ఇచ్చి సంజాయిశ్రీలు ఆహ్వానించి నిబంధనల మేరకే ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అంతేకాకుండా కంబదూరు రోడ్డులో శ్రీ భక్త కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో కనకదాస సర్కిల్ ను సుందరీకరించడంతోపాటు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆ సర్కిల్లో బస్ స్టాప్ నిర్మించాలని నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆర్డిటి ఆసుపత్రి వద్ద అనంతపూర్ రోడ్డులోని తాలూకా కార్యాలయం సమీపంలో మరో రెండు బస్టాపులు ఏర్పాటుకు ఎంపీ నిధులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో కూడా ఆక్రమణలను తొలగించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ఆక్రమణలో తొలగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కు సన్మానం

హిందూపురం అక్టోబర్ 27 ప్రభాతవార్త



సత్కరిస్తున్న చక్రవర్తి

జనసేన పార్టీకి చెందిన కొట్టె సాయి శ్రీకాళహస్తి ఆలయం పాలకమండలి చైర్మన్‌గా నియమితులు అయిన సందర్భంగా హిందూపురం మండల జనసేన అధ్యక్షులు చక్రవర్తి (చక్రి) ఘనంగా సన్మానించారు.హిందూపురం నుంచి చక్రి ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలు శ్రీకాళహస్తికి బయలుదేరి వెళ్లి సోమవారం ఆలయ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పార్టీఅధినేత, రాష్ట్రఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశీస్సులతో జనసేనపార్టీలో సామాన్య కార్యకర్తకు కూడా గుర్తింపు లభిస్తుందనడానికి ఇదో మంచి ఉదాహరణని చక్రవర్తి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఘనంగా బాలాజీ జన్మదిన వేడుకలు

సన్మానిస్తున్న కార్యకర్తలు

హిందూపురం అక్టోబర్ 27 ప్రభాతవార్త

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి, ఉపాధ్యాయులు బాలాజీ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. రెండు దశాబ్దాలుగా హిందూపురం శాసన సభ్యులకు వ్యక్తిగత కార్యదర్శిగా విజయవంతంగా పనిచేస్తూ గుర్తింపు పొందారు. జన్మదినం సందర్భంగా పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ లో ఉన్న బాలాజీ నివాసానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు తరలి వెళ్లారు. కేక్ కట్ చేసి, పూలమాలలతో ఘనంగ

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగ ఆటల పోటీలు

పోటీల్లో గెలుపొందిన విజేతలతో ఎంఇఓ లింగానాయక్

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 27 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ దినో త్స వాన్ని పురస్కరించుకొని మండల స్థాయి పోటీలను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బు క్కరాయసముద్రం నందు సోమ వారం నిర్వహించినట్లు మండల ఎంఇఓ లింగానాయక్ ఒక ప్రక టనలో తెలిపారు. ఈ సందర్భంగ ఆయన మా ట్లడుతూ ఈ ఆటల పోటీల్లో గెలు పొందిన విజేతలు ప్రకటించినారు గెలు పొందినవారు ఫస్ట్ కె.శిరీష పదవ తరగతి,గురుకుల పాఠశాల కొర్రపాడు, సెకండ్, జె. ప్రగతి గురుకుల పాఠశాల కొర్రపాడు,థర్డ్, పి.నవనిఖిల్ పదవ తరగతి రోట రీపురం, వారు అందరు నియోజకవర్గం స్థాయి పోటీల నందు పాల్గొనవలసి ఉంటుంది. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల విద్యాశాఖ అధికారి నవీద,పాఠశాల ప్రదానోపాధ్యాయులు ముద్దన్న,తోపాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఇఓ కార్యాలయం సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె ముగిసిన అనంతరం పీహెచ్సీ వైద్యులు విధుల్లో చేరిక

రోగిని పరీక్షిస్తున్న పిహెచ్సి వైద్యులు ఉదయ్ కుమార్

.గార్లదిన్నె, అక్టోబర్ 27ప్రభాతవార్త: సమ్మె ముగిసిన అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర (పీహెచ్సీ) వైద్యులు సోమ వారం విధుల్లో చేరారు. కొద్దిరో జులుగా సమ్మె కారణంగా వైద్య సేవలు నిలిచి పోయిన నేపథ్యంలో, వైద్యులు తిరిగి విధుల్లో చేరడంతో ప్రజలు ఊపిరి పీల్చు కున్నారు. వైద్యుడు రోగులను పరీక్షి ంచి మందులు సూచిస్తుండగా, సిబ్బంది రోగు ల రిజిస్ట్రేషన్, మందుల పంపిణీ తదితర పనులు పునఃప్రారంభించారు. పీహెచ్సీ లో తిరిగి సాధారణ వైద్య సేవలు ప్రారంభం కావడంతో గ్రామస్థులు సం తోషం వ్యక్తం చేశారు.

కల్లూరు రోడ్డుపై ప్రమాద సూచిక ఏర్పాటు

పెన్నానది నడిరోడ్డులో గుంత దగ్గర ఎర్రగుడ్డ కట్టిన దృశ్యం..

గార్లదిన్నె అక్టోబర్ 27ప్రభాతవార్త: పామిడి నుండి కల్లూరు వైపుకు పెన్నా నది మీదుగా వెళ్లే రహదారి దెబ్బతినడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్య ంలో తలారి నాగరాజు, మాజీ ఎంపీటీసీ సుందరయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్. మహబూబ్ బాషా స్వ యంగా ముందుకు వచ్చి రహదారి పై ప్రమాద సూచికను ఏర్పాటు చేశారు.వారు మాట్లాడుతూ ఈ మార్గంలో ప్రతిరోజూ వందలాది వా హనాలు వెళ్తున్నాయి. రహదారిలో ఏర్పడిన గుంతల కారణంగా ఎప్పుడై నా ప్రమాదాలు సంభవి ంచే అవకాశం ఉంది. ప్రజల ప్రాణాల భద్రత కోసం అధికారులు తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం అని విజ్ఞప్తి చేశారు..

పత్రికా విలేకరిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

తహశీల్దారుకి వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

శింగనమల, అక్టోబర్ 27 ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ననాలుగో స్తంభంగా ఉన్న మీడియాపై దా డులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని శింగనమల మం డల ఏపియు డబ్ల్యూజే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్న లిస్టులు పేర్కొన్నారు. సోమ వారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శింగనమల తహశీ ల్దారు శేషారెడ్డిని జర్నలిస్టులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజ ంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుం దని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే వాటికి ఖండనలు ఇవ్వడం, వివరణలు ఇవ్వడం చేయాలి, కానీ బెదిరింపులకు, బౌతిక దాడులకు దిగడం ప్రజా స్వామ్యంలో సరి కాదన్నారు. పత్రికా విలేకరిపై బెదిరింపులకు దిగిన వారిపై తక్షణమే చట్టప రంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. బుక్కరాయ సముద్రం ప్రజా శక్తి రిపోర్టర్ పెద్దన్నపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛను హరించ డమే అవుతుంద న్నారు. జర్నలిస్టులు అనేక కోణాల్లో వారికి తెలిసిన విషయాలను వార్తలుగా రాస్తారు, వాటిలో ఎవరికైనా నొప్పించే విషయం ఉంటే తగిన రీతిలో ప్రశ్నించాలి, లేదా ఫిర్యాదులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎం.బాలరంగారెడ్డి (వార్త) ఆర్ మునెప్ప(సాక్షి), ఎన్.నగేష్(ఆంధ్రజ్యోతి), ఎం.నాగేశ్వరరా వు(ఆంధ్రప్రభ), వరికూటి శంకర్(విశాలాంధ్ర), ఎం.ఆదినారా యణ (ప్రజాశక్తి), సూర్యచంద్రారెడ్డి (అనంతఫోకస్), ఓబులేసు(మనం), నాగశేషు(ప యనించేసూర్యుడు), హరి(ప్రజాటీవి) తదితరులు పాల్గొన్నారు.

తుఫాను వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోండి - జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్



ధర్నాలో మాట్లాడుతున్న జిల్లా రైతు సంఘం నాయకులు



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నేతలు

శింగనమల, అక్టోబర్ 27 ప్రభాతవార్త

ఖరీఫ్‌లో తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం మంజూరు చేసి ఆదుకోవాలని తడిసిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో వేరు శనగ, మొక్కజొన్న పంటలతోపాటు అనేక రకమైన పంటలు రైతులు సాగు చేశారని, పంట కాలం నూర్పిడి సమయంలో తుఫాను వల్ల రైతులు నష్టపో తున్నారని కావున రైతులకు పరిహారం మంజూరు చేయాలని స్వామి నాథన్ కమిటీ సిఫార్సుల మేరకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, సహాయ కార్యదర్శి చికెన్ బా షా, రైతు సంఘం మండల అధ్యక్షులు చంద్రశేఖర్, భయన్న, వెంకటరె డ్డి, నారప్ప, లలితమ్మ, రూప్లానాయక్, జయరామ్ నాయక్, నాగభయన్న, ఆది నారాయణ, బాషావలి, కుళ్లాయమ్మ, లక్ష్మనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్బిఎన్ డిగ్రీ కళాశాలలో మెగా సప్లిమెంటరీ పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

స్థానిక అనంతపురం పట్టణంలోని ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలో 2005-2016 సంవత్సరముల మధ్య చదివి, ఫెయిల్ అయిన విద్యార్థులకు మెగా సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించబడునని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల అక్టోబర్ 29 నుండి నవంబరు 29వ తేదీ వరకు కళాశాలలో ఫీజు చెల్లించ వలసి ఉంటుంది. వివరాలకు కళాశాల పరీక్షల విభాగం వారిని సంప్రదించాలన్నారు. అన్ని విషయాలను కళాశాల వెబ్‌సైట్ లో చూడవచ్చునన్నారు.తదితర వివరములకు 9676414799, 94900 090115 ఈ నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకొని, ఈ సువర్ణ అవకాశాన్ని పరీక్షలు రాయదలచిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.సరిత ఒక ప్రకటనలో తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో విలేకర్లకు రక్షణ కరువు

విలేకరి పెద్దన్న ను కులం పేరుతో దూసించిన వారి పై కేసునమోదుచేయాలి - ఎమెల్యే శ్రావణీశ్రీ ప్రభుత్వ లేఔట్స్‌లో ఎర్రమట్టి అక్రమ దందాదారుల పై - చర్యలుతీసుకోవాలని డిమాండ్... మాజీ మంత్రి శైలజనాథ్

విలేకరి పెద్దన్న ను పరామర్శిస్తున్న శైలజనాథ్,

ఎర్రమట్టిని తరలించిన జగనన్న లేఔట్స్‌ను పరిశీలిస్తున్న శైలజనాథ్

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 27 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలో విలేకరులకు రక్షణ కరువు కులం పేరుతో దూసించిన వారి పై కేసునమోదుచేయాలి,ఎమ్మెల్యే శ్రావణీశ్రీ ప్రభుత్వ లేఔట్స్‌లో ఎర్రమ ట్టి అక్రమ దందాదారుల పై చర్యలు తీసుకోవాలని డిమా ండ్,ప్రజాప్రతినిధుల పేర్లు చెబితే భయపడేదిలేదు ఇసుక, ఎర్రమట్టి దందా జరుగుతుంటే కనిపించలేదా లక్షల కోట్లు ఖర్చుచేసి ఇచ్చిన లేఔట్స్‌లో ఎర్రమట్టిని విక్రయిస్తూన్నారని ఆయన మండి పడ్డారు. సోమవారం బుక్కరా యసముద్రం మండల పరిదిలోని పసు లూరు గ్రామంలోని ప్రజాశక్తి విలేకరి పెద్దన్న ను పరామర్శించి వారికి భరోసా కల్పించారు.అనంతరం లేఔట్స్‌లో మట్టిని తరలించిన వాటిని పరిశీలించారు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ కూటమి ప్రభుత్వ ంలో రాష్ట్రంలోని ప్రజలకు ప్రజల పక్షాన నిలిచే జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోతుంది,జరుగుచున్న అక్రమాలను నిర్భంగా వార్తలు రాసే విలేకర్లకు రక్షణ లేకుండా పోతాఉంది,దళిత కులానికి చెందిన ప్రజాశక్తి విలేకరి పెద్దన్న పై టిడిపి కార్యకర్తలు హరి,పవన్ అర్ధరాత్రి దారు ణంగా ఇంటిలోకి చొరబడి దాడికి యత్నించి,కులం పేరుతో దూసించడంతో పాటు అక్కడ ఉన్న మహి ళలను అనుచిత పదజాలాలతో మాట్లాడారు.దీంతో కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురయ్యారు.గత కొన్ని నెలలుగా జగనన్న కాలనీల్లో ఎర్రమట్టి అక్రమ రవాణ పై స్థానికులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆస్తులు కొల్లగొడుతూ సమాజానికి అన్యాయం జరుగుతుంటే దానిపై స్పందించాల్సిన ప్రజాప్రతినిధులు మౌనం పాటించడం ఆందోళన కలిగిస్తు ంది, ప్రభుత్వ ఆస్తులను రక్షించేందుకు అధికార యంత్రాంగం వెంటనే చర్య లు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో టిడిపి నాయకులు ఇసుక, ఎర్రమట్టి అక్రమ దందాలు రోజు రోజుకు పెరిగిపో తున్నాయి.ప్రభుత్వ ఆస్తులు దోచుకుంటూ కొనసా గుతున్న అక్రమాలను అరికట్టేందుకు వైఎస్సార్సీపీ పార్టీ తరుపున రాన్ను రోజుల్లో సమగ్రప్రణా ళికలు సిద్ధం చేయాలన్నారు.ఎర్రమట్టి రవాణా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ రామ్‌ప్రసాద్ కు వైసీపీ నాయకులు వినతిపత్రం అంద జేశారు.ఈ కార్యక్రమంలో వారి తోపాటు మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పిటీసీ నీలం భాస్క ర్,వైసీపీ నాయకులు బయపరెడ్డి,చినపరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, వరికూటి కాటమయ్య, కెకెఅగ్ర హారం మాజీ సర్పంచు నారాయణ, ఆది, కొత్తపల్లి, శివారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నిమ్మల భాస్కర్,తోపాటు పలువురు నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాకు చేరుకున్న షెడ్యూల్డ్ కులముల సంక్షేమం కొరకు ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ శాసన సభ కమిటీ బృందం

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కమిటీ బృందంకు స్వాగతం పలుకుతున్న అధికారులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా షెడ్యూల్డ్ కులముల సంక్షేమం కొరకు ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ శాసన సభ కమిటీ బృందం సోమ వారం రాత్రి అనంతపురం ప్రధాన కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సదరు బృందానికి ఇంచార్జీ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అది.కారి కుష్బూ కొఠారి, ఏఎస్‌డబ్ల్యూలు రాము నాయక్ రామ్మోహన్ శ్రీనివా సులు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు మొక్కలను అందజేసి ఘన స్వాగతం పలికారు. స్థానిక రైల్వే స్టేషన్ దగ్గరగా ఉన్న ఓ ప్రైవేట్ హోటల్ లో కమిటీ బృందం బస చేసింది. శాసన కమిటీ అధ్యక్షులు కుమార రాజావర్ల,శాసనసభ్యులు ఎంఎస్ రాజు, కొలిక పూడి శ్రీనివాసరావు, తాటిపర్తి చంద్రశేఖర్, రోషన్ కుమార్ మరియు ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ జిల్లా పర్యటలో భాగంగా విచ్చేశారు. రేపటి ఉదయం మంగళవారం 9.30 నుండి 11 గంటలకు అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో షెడ్యూల్ కులాల కు చెందిన ప్రజలు మరియు షెడ్యూల్డ్ కుల సంఘాల నాయకులు ప్రతినిధులు మరియు కార్యకర్తలు ఇచ్చే వినతి పత్రాలు కమిటీ బృందం స్వీకరిస్తుంది. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్ లో అధికారులతో సమావేశం నిర్వహించి సంక్షేమ ,అభివృద్ధి పథకాల అమలు పెండింగ్ ఉన్న అట్రాసిటీ కేసులు, సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ల పనితీరు, ప్రభుత్వ సేవలలో భాగంగా రిజర్వేషన్ల అమలు మరియు షెడ్యూల్డ్ కులాల సంబంధించిన ఇతర అంశాలను కమిటీ బృందం ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుంది.

అనంతపురం తాగునీటి సమస్య తీర్చే బాధ్యత మాది

అభివృద్ధి పనుల ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌నగరంలో 77లక్షలతో రోడ్లు, మోటార్ పంప్స్ ప్రారంభంకార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా, కమిషనర్ బాలాస్వామి

అనంతపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త

నగరంలో 30కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్న ఎమ్మెల్యే అనంత పురం అర్బన్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీర్చే బాధ్యత మాది అని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో ఆయన 77 లక్షలతో సీసీ రోడ్లు, మోటార్ పంపులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలస్వామి తో పాటు అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బుద్ధవ నగర్, శ్రీనగర్ కాలనీల్లో ఉన్న వాటర్ ట్యాంకుల వద్ద స్టార్ డెల్టా స్టార్టర్ బాక్స్, 20హె.పి. బూస్టర్ మోనోబ్లాక్ మోటార్ పంపులను ఏర్పాటు చేశారు. అత్యాధునిక మోటార్లను కేవలం ఐదు లక్షలతో ఏర్పాటు చేశారు. ఆజాద్ నగర్, ఒకటవ రోడ్డు లోని పొట్టి శ్రీరాములు స్కూల్ వద్ద నూతన సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. మొత్తం వీటి విలువ 77 లక్షల వరకు ఉంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారా యణలు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 30 కోట్లతో నగరంలో అభివృద్ధి పనులు చేశామన్నారు. 20ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు, డ్రైన్లు కూడా వేస్తున్నట్లు చెప్పారు. గతంలో కొన్ని కాలనీల్లో రోజు మార్చి రోజు నీరు వస్తుండేదన్నారు. ఇప్పుడు అత్యాధునిక మోటార్లు ఏర్పాటు చేసి ప్రతిరోజు నీరు అందించే విధంగా చూస్తున్నామన్నారు. దీనివల్ల చాలా కాలనీ లకు ప్రతిరోజు నీరు అందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ప్పటి నుంచి వీలైనంత తక్కువ మొత్తానికి ఎక్కువ పనులు జరిగేలా చూస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్య లు సమావేశాలకు సరైన సదుపాయం లేదని తమ దృష్టికి తీసుకొచ్చారని.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ దీనిపై స్పందించి అందుకు సంబంధించిన కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో అనంతపురం నగరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

మా ఇంటిని కబ్జా చేశారు న్యాయం చెయ్యండి - జిల్లా ఎస్పీని వేడుకున్న బాధిత దంపతులు

మాట్లాడుతున్న బాధితులు

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

బతుకుతెరువు కోసం సోమాలియా దేశానికి వలస వెళ్తే అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న తమ ఇంటిని కబ్జా చేశారని జిల్లా ఎస్పీ తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకున్నారు. బాధిత దంపతులు హుస్సేన్, షేక్ రిజ్వానా సోమవారం పాత్రికేయుల సమావేశంలో తమ గోడు వెళ్ళబోసుకున్నారు. బతుకుతెరువు కోసం 2023లో బాధితుడు హుస్సేన్ సోమాలియా దేశానికి వెళ్ళాడు. సోమాలియా దేశంలో హైదరా బాద్‌కి చెందిన దేవారెడ్డి అనే వ్యక్తి మైనింగ్ కంపెనీలో మేనేజర్‌గా ఉద్యోగం లో చేరాడు. అయితే ఈ ఏడాది నుంచే అసాంఘిక కార్యకలాపాలలో పాలుపంచుకోవాలని మైనింగ్ కంపెనీ యజమాని దేవారెడ్డి ఒత్తిడి చేశాడు. దీంతో భయపడిన బాధితుడు హుస్సేన్ సోమాలియా దేశం నుంచి అనంత ్పురానికి తిరిగి వచ్చేసాడు. అనంతపురానికి తిరిగి వచ్చేయడంతో మైనింగ్ కంపెనీ యజమాని దేవా రెడ్డి బాధితు లపై బెదిరింపులకు దిగాడు నగరంలోనీ హౌసింగ్ బోర్డ్‌లో ఉన్న బాధితుడు ఇంటిని అనంతపురానికి చెందిన రామాంజనేయులు అనే వ్యక్తితో కబ్జా చేయించాడని, ఇంట్లో ఉన్న తన భార్య ను పిల్లలను బయటకి బలవంతంగా గెంటేసి ఇంటిని కబ్జా చేశారని బాధితుడు కన్నీటి పర్యంతమయ్యాడు. తన ఇంటిని ఎవరికి అమ్మలేదని ఇప్పటివరకు ఇంటి పత్రాలు ఈసీ తన భార్య పేరు మీదే వస్తున్నాయని బాధితుడు తెలిపారు. తనకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ జగదీష్, కలెక్టర్ ఆనంద్‌ను వేడుకున్నారు.

అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

హైదరాబాద్ నుంచి శబరిమలకు పాదయాత్ర చేపట్టిన 156మంది భక్తులు పాతూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పడిపూజ, అన్నదానం

పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

అనంతపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త

అయ్యప్ప కరుణ వలనే ఎమ్మెల్యే అయ్యానన్న దగ్గుపాటిహరిహరసుతుడు అయ్యప్ప కృపాకటాక్షల వలనే తాను ఎమ్మెల్యే అయ్యానని.. అయ్యప్ప దయ ఉంటే సాధ్యం కానిది ఏమీ ఉండదని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. హైదరాబాద్ నుంచి శబరిమలకు పాదయాత్ర చేపట్టిన భక్తులతో నగరంలోని పాతూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పడిపూజ, అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ముందుగా పడిపూజ అనంతరం.. అయ్యప్ప భక్తుల కు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి శ్బరివలకు 1300కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టడం అంత చిన్న విష యం కాదన్నారు. అయ్యప్ప తోడు ఉండటం వలనే ఇది సాధ్యమవుతో ందన్నారు. తాను కూడా 1999 నుంచి మాల వేస్తున్నానని.. ప్రస్తు తం 25వ సారి దీక్ష చేపట్టినట్టు తెలిపారు. అయ్యప్ప దయ వలనే ఎమ్మెల్యే స్థాయికి వచ్చానన్నారు. గత ఆరేళ్లుగా పాదయాత్ర చేస్తున్న భక్తులకు అన్నదానం చేస్తున్న రంగాచారిని అభినందించారు. ప్రతి ఏటా నా వంతు సహకారం కూడా అందిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

మొంథా తుఫాన్‌పై ప్రజలను అప్రమత్తం

- పామిడిలో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు - డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు

డ్రైనేజీ కాలువలో పూడిక, చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న దృశ్యం

పామిడి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రతను వివరిస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తు న్నామని డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని పలుచోట్ల సోమ వారం డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థ మనాయుడు ఆధ్వర్యంలో పారి శుద్ధ్య నిర్మూలన, డ్రైనేజీ కాలువ ల్లో పూడిక తీసివేత కార్యక్రమాలను ముమ్మరం చేశారు. మొంథా తుఫాన్ ప్రభావం నేపద్యంలో జిల్లా కలెక్టర్, డిపిఓ, డిడిఓ, ఎంపిడిఓ ఆదేశాల మేర కు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా పటిష్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. పామిడిపై మొంథా తుఫాన్ ప్రభావం లేన ప్పటికీ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అందువల్ల ప్రజలంతా అప్రమ త్తంగా ఉండాలని డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు కోరారు.

ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా కె కృష్ణ మూర్తి

కె.కృష్ణమూర్తి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) రాష్ట్ర కార్యదర్శిగా కుందుర్తి మండల సీనియర్ నాయ కులు, రాష్ట్ర కౌన్సిలర్ కె.కృష్ణమూర్తిని రాష్ట్ర సంఘము నియమించారు. సుదీర్ఘ కాలంగా సం ఘానికి సేవ చేసిన ప్రతిఫలా నికి రాష్ట్ర సం ఘ ము, జిల్లా నాయకత్వము గుర్తించి కృష్ణమూర్తికి రాష్ట్ర పదవి రావడం పట్ల మండల ఎస్‌టియు నాయకులు, ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎన్. రమణా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాం జనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు శుభాకాంక్షలు అభినందనలు తెలి పారు. కృష్ణమూర్తి ఇంకా సంఘానికి సేవ చేసి ఎస్‌టియు సంఘానికి మంచి పేరు, ప్రతిష్టలు తేవాలని జిల్లా శాఖ పక్షాన ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు.

మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేతలు

శింగనమల, అక్టోబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలన్న నిర్ణయాన్ని వెం టనే ఉపసంహరిం చుకోవా లని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయ కులు రామాంజి నేయులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభు త్వాలు ఎక్కడైనా ప్రభుత్వ సంస్థలను ఎక్కువగా ఏర్పాటు చేసి ప్రజలకు మేలు జరిగేలా చేస్తాయని, కాని మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ సంస్థలను, మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసి వారి బినామీలకు మేలు జరిగే విధంగా చూస్తునా న్నడని, ఇవి సరైన నిర్ణయాలు కావని అన్నారు. ఈ నిర్ణయం వల్ల పేద విద్యార్థులకు చదువు, వైద్యం దూరం అవుతుందన్నారు. వెంటనే మెడి కల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి సూరి, లక్ష్మి రంగయ్య, స్వరనాగప్ప, శ్రీరాములు, శ్రీనివాసులు, రమేష్, లక్ష్మినారాయణ, ఓబిరెడ్డి, ఆదినారాయణ, నాగముని, రుషింగప్ప తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి మాథ్స్‌క్వాలిఫైర్ పరీక్ష శ్రీ చైతన్య ఐపిఎల్ విద్యార్థుల ప్రభంజనం

ప్రతిభ చాటిన విద్యార్థులతో ఏజిఎం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన (ఐఓక్యూఎం) ఇండియన్ ఒలంపి యాడ్ క్వాలిఫైర్ ఇన్ మ్యాథమే టిక్స్‌లో శ్రీ చైతన్య విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ర్నాష్ట్రలో 201 మంది ఉత్తీర్ణత సాధించగా వారిలో అనంతపురం 5 ఐపిఎల్ బ్రాంచి నుండి ఎనిమిది మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అందులో ఐపిఎల్ పదవ తరగతికి చెందిన ఆరుగురు విద్యార్థులు బి.ఆదిత్య కృష్ణ, జి.ప్రేమ్ కుమార్, ఎస్.ప్రణీత్, ఎస్.రుత్విక్ రెడ్డి, జి.భగీరథ్ రెడ్డి, ఎం. యశ్వంత్ రెడ్డి, 9వ తరగతి ఐపిఎల్-ఐసి నుంచి ఇ.గగన్ సాయి, ఎన్.నితిన్ సాయిలు ఉన్నారు. ఈ సందర్భంగా అనంతపురం జోన్ ఏ.జి.ఎమ్ కె.సు బ్బారె

04ATP27_04ATP27.qxd 27-10-2025 PM 10:43 Page 1

ప్రజల నుండి వచ్చే అర్జీలకు నాణ్యమైన పరిష్కార మార్గాన్ని చూపాలి

పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో 565 ప్రజల నుంచి అర్జీల స్వీకర ణజిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 27 ప్రభాతవార్త

ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కా రంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పనిచే యాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. అర్జీల ను స్వీకరించిన తర్వాత వాటిని పరిశీలించి నాణ్యమైన పరి ష్కార మార్గాన్ని అర్జీ దారులకు చూపాలని సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్‌లో నిర్వ హించిన ప్రజా సమస్య పరిష్కార వేదికలో వివిధసమస్యలపై ప్రజలు అం దజేసిన 565అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు తగు చర్యల నిమిత్తం ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధ ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంతప్రతి ష్టాత్మ కంగా అమలు చేస్తున్న ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమం కు అధికప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలనుసంబ ంధిత అధికా రులు అర్జీలనుక్షుణ్ణంగాపరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదా రు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా జా యింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ,అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్,జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున ,రామ్మోహన్,ఆనంద్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహే శ్వరమ్మ, వివిధ శాఖలకు సంబందించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ప్రతీ పిటీషన్ ను విచారించి చట్ట పరిధిలో పరిష్కారం చూపండి

జిల్లా ఎస్పీ పి.జగదీష్

ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పి

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 27 ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయ ంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల నుండీ 145 ఫిర్యాదులు వచ్చాయని జిల్లా ఎస్పీ పి. జగదీశ్ చెప్పారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ప్రతీ పిటీషన్ ను లోతుగా విచారించి చట్ట పరిధిలో పరిష్కారం చూ పాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పోలీసు అధికారుల ను ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ సోమవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ కార్య క్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజల నుండీ ఎస్పీ 145 ఫిర్యాదులు స్వీకరించారు. పిటీషనర్లతో ముఖా ముఖి మాట్లాడారు. ప్రజల సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారు లకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశా రు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచిం చారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివా దాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అనం తపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

దమ్ముంటే నా భవనాలు తొలగించు

మారుతి చౌదరి వాగ్వివాదం

దగ్గరుండి ఆక్రమణలను తొలగిస్తా మున్సిపల్ కమిషనర్ సమాధానం

మున్సిపల్ కమిషనర్ తో వాగ్వివాదం చేస్తున్న మారుతి చౌదరి

కళ్యాణదుర్గం అక్టోబర్ 27 ప్రభాతవార్త

కళ్యాణదుర్గంలో ఆక్రమ ణల తొలగింపు కార్యక్ర మం చర్చనీయాం సంగా మారిం ది. నిన్నటి రోజు వైసీపీకి చెం దిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామచం ద్రకు చెందిన హోటల్ ఫేక్ పట్టాలో నిర్మించారని నోటీసులు ఇచ్చి నా స్పందిం చలేదని పోలీసుల పర్యవేక్షణలో తొలగించారు. ఈ వివాదం ఒక వైపు కొనసాగుతుండగా మరోవైపు కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే హనుమం తరాయ చౌదరి తనయుడు టిడిపి అధికార ప్రతినిధి మారుతి చౌదరి కంబదూరు రోడ్డులో నిర్మించుకున్న షాపింగ్ కాంప్లెక్స్ భవనాలు ఆర్ అండ్ బి స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మించారని నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన మారుతీ చౌదరి మున్సిపల్ కమిషనర్ తో వాగ్వివాదానికి దిగారు. దమ్ముంటే తన భవన సముదాయ ఆక్రమణలను తన భవన సముదాయ గదులను తొలగించాలని సవాలు చేశారు. సమాధానంగా తాను దగ్గరుండి తొలగిస్తానని మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ సమాధానమివ్వడం చర్చనీయాంసం అయింది. ఆర్ అండ్ బి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రహదారి విస్తరణ కోసం కంబదూరు రోడ్డులోని ఆక్రమణలను తొలగించాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు సర్వే నిర్వహించి నిర్ధారించిన తర్వాతే మారుతి చౌదరికి నోటీసులు జారీ చేశామని తెలిపారు. అనంతరం దీనికి తోడు ఆ రోడ్డులో కనకదాస విగ్రహావి ష్కరణ, బస్ స్టాప్ నిర్మించేందుకు ఎంపీ నిధుల మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి బయటికి వచ్చాక మారుతి చౌదరి మాట్లాడుతూ తనను ఆక్రమణదారుగా చిత్రీకరించేందుకు కమిషనర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పట్టణములో వాటర్ సప్లై ప్రాజెక్టుకు సంబంధించిన భూమి వివాదంలో ప్రశ్నించినందుకు తనపై కావా లని తనపై ఆక్రమణల ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. తన భవనా లను చట్ట ప్రకారం తొలగిస్తే తనకేమీ అభ్యంతరం లేదని ప్రకటిం చారు. ఏది ఏమైనా కళ్యాణదుర్గం పట్టణంలో ఈ ఆక్రమణల పర్వం పట్టణములో చర్చనీయాంశంగా మారిందనములో సందేహం లేదు.

జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఎదగాలి

అంబేద్కర్ స్ఫూర్తితోనే దేశంలో శాంతి - ఎంపీలు,ఎమ్మెల్యేలు పిలుపు

,విగ్రహావిష్కరణ చేస్తున్న ఎంపీలు ఎమ్మెల్యేలు

సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

ప్రసంగిస్తున్న ఎంపీ పార్థసారథి.

సభలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ అక్టోబర్ 27 ప్రభాతవార్త.

అంబేద్కర్, జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదగాలని ఎంఎ ీలు ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు .నగర పంచాయతీ పరిధిలోని బేగార్లపల్లి గ్రామంలో డాక్టర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరిం చారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆ గ్రామంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడు తూ ఆ ఇరువురి మహనీయుల చరిత్ర గురించి వివరించారు .చిత్తూరు ఎంపీ ప్రసాద్ మాటా డుతూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తీసుకువచ్చిన వ్యక్తి బాబు జగ్జీ వన్ రావ్ అని కొనియాడారు .భారతదేశంలో శాంతి నెలకొని ఉంది అంటే అందుకు కారణం భారత రాజ్యాంగమేనని భారత పరిసర ప్రాంతాల్లో ప్రశాం తితో అలమటిస్తున్న పరిస్థితిని మనం గమనించాలని పేర్కొన్నారు .మన దేశంలో ఆహార ధాన్యాల కొరత ఏర్పడినప్పుడు హరిత విప్లవం తీసుకో వడంలో ఆనాటి వ్యవసాయ శాఖ మంత్రి అయినటువంటి జగ్జీవన్ రావు కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. వీరిద్దరూ అభివృద్ధికి సంక్షేమ నికి మూలపురుషులని కొనియాడారు.దేశాభివృద్ధి కోసం సమాజ అభివృద్ధి కోసం కృషిచేసిన ఆ నేతల ఇద్దరిని స్మరించుకోవడం ఆనంద దాయకం అని పేర్కొన్నారు.ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుని ఎన్నికల అప్పుడు ఎంతోమంది ఎన్ని రకాలుగా విమర్శిం చిన తను మాత్రం రాజు అంటే నమ్మకం ,విశ్వాసం, అన్న భావన నేడు నెలకొం దని ఎమ్మె ల్యేకు కితాబు ఇచ్చారు.అనేక అభివృద్ధి కార్యక్రమాలపై ఎంతో ఉత్సాహంతో ముందుకు వెళుతున్నారన్నారు. ఆర్థిక అసమానతలు తొల గాలంటే ఒక్క విద్యతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పి ంచిన ఘనత నందమూరి తారక రామారావుకు చెందుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు తద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ కులాలు పరిపాలనలో భాగస్వామ్యులు అయ్యారని విషాధికరించారు. అమరాపురం మండలానికి కృష్ణా జలాలు అందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని తీసుకొని వచ్చి జలహారతి ఇవ్వడం జరుగుతుందని కూడా ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ అంబేద్కర్ బాబు జగ్జీవన్‌రావ్ విగ్రహాల ఆవిష్కరణ జరిగిం దంటే అక్కడ చైతన్యం, ప్రశ్నించే తత్వం ఉందని పేర్కొ న్నారు. అంబేద్కర్ జీవితం దేశ ప్రజలకు అనేక వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎంపీ నిధుల నుంచి మడకశిర అభివృ ద్ధికి నిధులు కేటాయించాలని ఎంపీలు ప్రసాదు,పార్థసారథిని కోరారు. ప్రభుత్వ విప్‌లు ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య,రైల్వే కోడూర్ శ్రీధర్,, పామరు పర్ల కుమార్ రాజా పార్వతీపురం విజయ్ చంద్ర, పూతలపట్టు మురళీ మోహన్, చింతలపూడి రోషన్,కోడూరు దస్తగిరి,నంది కొట్నూరు జయ సూర్య, సూళ్లూరుపేట విజయ ఎమ్మెల్సీ గ్రీష్మ,మాజీ ఎమ్మెల్సీ గుం డుమల తిప్పే స్వామి తదితరులు ప్రసంగిస్తూ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ భారత ప్రజానీకం కోసం చేసిన సేవల్ని కొని యాడారు. ఆం ధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రానికి స్పీకర్‌ని కూడా దళిత మహిళలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుం దన్నారు. నా ఎస్సీలు, నా బీసీలు అని చెప్పి జగన్ దళిత డ్రైవర్ను హత్య చేస్తే ఆ ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోలేని వ్యక్తి జగన్ అన్నారు. అలా ంటి వ్యక్తిని ఈ రోజుకి ఎమ్మెల్సీగా పెట్టుకున్న దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి అన్నారు. దళిత, బిసి సంక్షేమం ఒక తెలుగుదేశంతోనే సాధ్యమ న్నారు. అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలు అనుగుణంగా పనిచేసే పార్టీ సామాజిక న్యాయం కోసం కృషి చేసే పార్టీ, తెలుగుదేశం పార్టీ అన్నారు. దళితుల్ని భూమికి యజమా నులుగా చేసిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు.

పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల అవగాహన కల్గి ఉండటం మంచిది : జిల్లా ఎస్పీ పి.జగదీష్

అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్పి

విద్యార్థులకు గన్ పైన అవగాహన కల్పిస్తున్న ఎస్పీ

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 27 ప్రభాతవార్త

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పి జగదీష్ ప్రారంభించారు. పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరిక రాల ప్రదర్శన వీటిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పోలీసు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కల్గి ఉండటం మంచిదని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయ పడ్డారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని షాదీఖానాలో సోమవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు తమ దైనందిన విధుల్లో విని యోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాలు, సాధనాలను ప్రదర్శ నలో ఉంచారు. సుశిక్షుతులైన సిబ్బందిచే సందర్శనకు విచ్చే సిన ప్రజ లకు ఆయుధాల గురించి అవగాహన చేశారు. సందర్భంలో ఎలాం టి ఆయు ధాన్ని వినియోగిస్తారు, వాటి పని తీరు గురించి ఈసందర్భంగా విద్యార్థులకు జిల్లా ఎస్పీ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21 వ తేదీ నుండీ 31 వ తేదీ వరకు విధిని ర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసుల జ్ఞాపకార్థం పోలీసు అమరవీరుల వారోత్స వాలు జరుపుకోవడం దేశ వ్యాప్తంజా ఆనవాయితీగా వస్తోంది. జిల్లాలో కూడా పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నాము. భావిభావి భారత పౌరులైన విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు పోలీసు విధుల పట్ల అవగాహన కల్పించడం, విధి నిర్వహణలో పోలీసు వినియోగించే ఆయుధాలు, ఇతర సామగ్రి గురించి వారికి వివరించి ఆసక్తి పెంపొందిపచేస్తున్నాం. పోలీసు నిబద్ధత, కార్యధీక్షత పట్ల చైతన్యం చేస్తున్నాం. పోలీసు అమరవీరుల స్ఫూర్తితో పోలీసు అమరవీరుల కుటుం బాల సంక్షేమాన్ని సమీక్షించి వారి శ్రేయస్సు గురించి కృషి చేస్తున్నాము. ఈ వారోత్సవాలలో భాగంగా ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలను జిల్లా అంతటా చేపట్టడం జరుగుతోందని ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసు వ్యవస్థ ప్రజలకు తెలిపేది ఒక్కటే పోలీసులు కూడా మీ కుటుంబంలో ఒకరిగా బావించండి. మీకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్న పోలీసులుగా మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటాము. మా పై విశ్వాసం పెంచుకోండి. ప్రజా సేవయే మా పరమావదిగా, ప్రజలు ప్రశాంత జీవనం గడపటం మా సంకల్పం... ఆయుధాలు, పరికరాలు, సాధ నాలపై విద్యార్థులకు అవగాహన చేసిన జిల్లా ఎస్పీ..జిల్లా ఎస్పీ ఓపికతో విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాధనాలపై అవగాహన చేశారు. వాటి పనితీరు, ఎక్కడ ఎప్పుడు తయారు చేశారు, విధి నిర్వహణలో ఎలాంటి సందర్భాలలో వాడు తారో తెలియజే శారు. అసాంఘిక శక్తుల ఆటకట్టించడానికి, శాంతి భద్రతల పరిరక్షణకు తోడ్పడే ఆయుధాల విని యోగం గురించి వివరించారు. వి హెచ్ ఎఫ్ హ్యాండ్ సెట్ ద్వారా పోలీసులు తమ విధుల్లో సమాచారాన్ని ఎలా ఇచ్చి పుచ్చుకుంటారో విద్యార్థు లతో మాట్లాడించారు. పోలీసు జాగిలంతో షేక్ హ్యాండ్ ఇప్పించడంతో పిల్లల్లో ఉత్తేజం మరింత రెట్టింపయ్యింది. ఈకార్యక్ర మంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వ రరెడ్డి, ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, రాముడు, ఆర్ ఎస్ ఐ లు బాబ్జాన్ , మగ్బుల్ , రమేష్ నాయక్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, పోలీసు సిబ్బంది మరియు నగరంలోని పలు విద్యాసంస్థలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయండి

- కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

- న్యామద్దల చిన్నపేట రహదారిని పరిశీలించిన ఎమ్మెల్యే సునీత

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని, న్యామద్దల చిన్న పేట హరి యాన్ చెరువు వెళ్లే రహదారి, రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి ప్రయాణీకులకు, గ్రామస్థులకు ఇబ్బందులు తొలగించాలని కాంట్రాక్టర్లను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. సోమవారం, న్యామద్దల నుంచి వయా చిన్నప్పేట మీదుగా హరి యాన్ చెరువు వరకు జరుగుతున్న రోడ్డు పనులను మండల నాయ కులు, మహిళలు, కార్యకర్తలతో కలిసి, ఎమ్మెల్యే పరిశీలిం చారు, ముందుగా, చిన్నప్పేట గ్రామంలోని స్థానికులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రోడ్డు పనులను పరిశీలించారు. రూ.2కోట్ల 94లక్షల నిధులతో 3.7 కిలోమీటర్ల తారురోడ్డు, సీ.సీరోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పనులు ఎంత మేర జరిగా యన్నది, ఎమ్మెల్యే, ఆరా తీశారు. ప్రస్తుతం 3కిలోమీటర్ల మేర తారు రోడ్డు పనులు పూర్తి చేసినట్టు కాంట్రాక్టర్లు, అధికారులు తెలిపారు. ఇంకా 6 వందల మీటర్లు సీసీ రోడ్డు, వంద మీటర్ల బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా జరగాలన్నారు. ఈ పనులు పూర్తైతే ప్రస్తుతం ప్రజలు పడుతున్న ఇబ్బం దులు ఉండవన్నారు. కాంట్రాక్టర్లు వేగంగా పని చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో 1.2కిలోమీటర్ల బురుజుగుట్టపల్లి రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 12లక్షలు, వెల్దుర్తి నుంచి ఎర్రోనిపల్లి వరకు 12కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి 3కోట్ల 35లక్షలు, ధర్మవరం కొత్తచెరువు రోడ్డులోని ఆమిదాలకుంట నుంచి ఒంటికొండ మీదుగా వెంకటంపల్లి వైపు 6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి 2కోట్ల 35 లక్షల నిధులు మంజూరయ్యా యన్నారు. త్వరలో ఆ పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేస్తామన్నారు. ఒక కోటి 41 లక్షలతో నాగస ముద్రం గ్రామంలోకి బి.టి రోడ్డు, 7గ్రామ పంచాయతీలలోని, 10గ్రా మాలలో 3.60కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్టు చెప్పారు. బసంపల్లి, చందమూరు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. గత ఐదేళ్లలో జరిగిన నిర్లక్ష్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు ప్రధాన్యత వారిగా పనులు చేస్తున్నట్టు చెప్పారు. ఇంకా ఎక్కడెక్కడ రోడ్లు వేయాలన్నది గుర్తిస్తున్నామని, రానున్న రోజుల్లో ఎక్కడా రోడ్డు సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఇంకనూ వేయవల సిన రోడ్లను గుర్తించడం జరిగిందని. వాటికి కూడా త్వరలోనే నిధులు మంజూరు చేయించి పనులను పూర్తి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు దండు ఓబులేసు, కాన శివారెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పిపిపి విధానాన్ని మార్చు కునే వరకు వైసిపి పోరాడుతుంది

- ప్రజా ఉద్యమానికి అన్ని వర్గాలు మద్దతిస్తున్నాయి - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

వైసిపి శిభిరంలో సంతకాలు చేస్తున్న విద్యార్థిని

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, అక్టోబర్ 27 ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ నిర్ణ యా న్ని కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకునేంత వరకు వైఎస్ఆర్‌సిపి ఉద్య మిస్తూనే ఉంటుందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణఖు వ్యతిరేకంగా నగరంలోని కలెక్టరేట్ ఎదుట వైఎస్ఆర్‌సిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్ యక్షులు ఓబిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్య మం శిభిరాన్ని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరా మిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఉందన్నారు. వైసిపి అధికారంలో ఉన్న సమయంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు మెరు గైన వైద్య సేవలతోపాటు పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయా లన్న సంకల్పంతో 17 మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని చేపట్టారన్నారు. వైసిపి హయాంలోనే ఏడు మెడికల్ కళాశాలలు పూర్తి అయి, ఐదు కళాశా లల్లో తరగతులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. అయితే ఎ న్నికల అనం తరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశా లలను పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తుల మాటున తన అనునా యులకు కట్టబెట్టి దోచుకునేందుకు సీఎం చంద్రబాబునాయుడు ప్రయత్ని స్తున్నాడని ఆయన విమర్శించారు. ఏడాదికి రూ.1000 కోట్లు ఖర్చు చేసినా 10 మెడిక ల్ కళాశాలలు అందుబాటులోకి వస్తాయని, ఆ మాత్రం కూడా ఖర్చు చేసే ఆలోచన కూటమి ప్రభుత్వం ఎంతుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. పిపిపి విధానంపై వైసిపి ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల కార్యక్ర మానికి అన్ని వర్గాలతోపాటు టిడి పికి ఓట్లు వేసిన వారు సైతం స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేస్తుం డటం ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వం మెడలు వంచేం దుకు వైసిపి పోరాడుతోందని, ప్రజా సంఘాలు, మేధావులతోపాటు వామ పక్షాలు ప్రజా ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీం, కార్పోరేటర్లు సంపంగి రామాం జినేయులు, లీలావతి, వైసిపి ట్రేడ్ యూనియన్ నేతలు కొర్రపాడు హుస్సేన్ పీరా, రాజశేఖర్‌రెడ్డి, నరేష్, కృష్ణరెడ్డి, అనిల్‌కు మార్‌గౌడ్, ప్రకాష్, వెంకటరెడ్డి, సుబ్రహ్మణ్యం, కాకర్ల శ్రీనివాసులు, రామాంజిరాయల్, హుస్సేన్, వెంకటేష్ రాయల్, వైసిపి నేతలు నాగార్జున రెడ్డి, లింగాల రమేష్, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సాకే చిరంజీవి, విద్యార్థి విభాగం నేతలు చంద్రశేఖర్ యాదవ్, పార్టీ నేతలు సంగమేష్, రామాంజి, సాకే శంకర్, సర్దార్, మని, మహేష్‌రెడ్డి, బాబు, శ్రీనివాసులు, గుజ్జల నారాయణ, మురళీ, మధు, వెంకి, హరీష్, సందీప్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

ఈ ఏడాది మొక్కజొన్న దిగుబడి ఆశించిన దానికన్నా ఎక్కువ దిగిబడి వచ్చింది - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకి ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రాయదుర్గం అక్టోబర్ 27ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గంలో రైతులు పండించిన మొక్కజొన్న ఉత్ప త్తులను ప్రభుత్వం కొనుగోలు చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకు ఎమ్మెల్యే కాలవ శ్రీని వాసులు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఈ మెయిల్ ద్వారా మంత్రికి విన్న వించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు తమ కష్టార్జిత ధనంతో, ఆరుగా లం శ్రమించి మొక్కజొన్న పంటను సాగు చేశారునీ అందులో వివరిం చారు. అత్యం త వెనుకబడ్డ రాయదుర్గం నియోజ కవర్గంలోని డీ.హిరేహాల్, బొమ్మణహాల్, కనేకల్లు, రాయదుర్గం రూరల్, గుమ్మఘట్ట ఐదు మండలాల రైతులు దాదాపు 12115 హెక్టర్లలో మొక్క జొన్న పంటను సాగు చేశారని తెలియజేశారు. పంట దిగుబడి సంతృప్తి కరంగా వచ్చినప్పటికీ, గిట్టుబాటు ధర అందక రైతంగం తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్ద తు ధర క్వింటాకు రూ.2,400గా ఉం డగా దళారులు కేవలం రూ. 1,700కే కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. దాంతో పాటు తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాల కారణం గా రైతులు పంటను అరబెట్టడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వివరించారు. ఎకరాకు సాగుకు సుమారు రూ.30వేల పైగా పెట్టుబడి పెట్టాలని వివరిం చారు. రైతుల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రాయదుర్గం నియో జకవర్గంలోని బొమ్మణహాల్, కనేకల్లు, డీ. హీరేహాల్, రాయదుర్గం రూరల్, గుమ్మఘట్ట, మండలాల్లో తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవ